ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
సోమవారం 12-05-2025
పేజీలు : 6

## కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన ధాన్యం బస్తాలు

- కాంటా పెట్టి 9 రోజులు అయిన తరలించని వైనం
- నెల రోజులుగా పడిగాపులు కాస్తున్న బాధిత రైతులు
- పట్టించుకొని సంబంధిత నిర్వాకులు, అధికారులు
- కన్నీటి పర్యాంతమైన బాధిత కౌలు రైతులు

4 లో..



# కష్టజీవుల బ్రతుకులు నాటుసారాకి బలి

- గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా అమ్మకాలు..
- తండా నుంచి పల్లెలు, పట్టణాల దాక జోరుగా విక్రయాలు
- మద్యానికి బదులు, సారా తాగుతున్న పేదలు..
- చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి కుటుంబ భారం మోస్తున్న మహిళలు
- గుడుంబా మూలలపై దృష్టి సారించని ఎక్సైజ్ శాఖ
- మామూళ్ల మత్తులో తూగుతున్న ఎక్సైజ్ అధికారులు

పర్వతగిరి, మే 11 (ప్రజాజ్యోతి)

పర్వతగిరి మండల వ్యాప్తంగా గ్రామాల్లో, పల్లెల్లో, మారుమూల తండాల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్నా నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంది. గుడుంబా తయారీ దారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా మండల కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి.

6 లో..





## పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలి

- పనుల్లో జాప్యం చేస్తే సహించేది లేదు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాటు చెయ్యాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు

మిగతా 2లో...



పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

## అందిస్తున్నాం

-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

6 లో..

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే



**మరిపెడ,మే11(ప్రజాజ్యోతి):**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మహబూబాబాద్ సూర్యపేట 365 జాతీయ రహదారిపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ సమీపంలో మరిపెడ మండలం బావోజిగూడెం గ్రామపంచాయతీలోని భోజ్య తండా, వాగు ఒడ్డు తండా,వెక్కురం తండా యువకులు గత నాలుగు రోజుల క్రితం రాత్రి సుమారు 11 గంటల ప్రాంతంలో మరిపెడ బంగ్లాకు వెళుతుండగా రెండు బైకులు ఢీకొని గుగులోత్ కార్తీక్ (22),భూక్యా సంతోష్(19) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన అజ్మీరా సుదీర్ (18) చికిత్స పొందుతూ మరోసటి రోజు మృతి చెందారు.. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే,డాక్టర్ రాంచంద్రునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెల్లి రఘువీరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,బాహోజీ గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగిజర్ల జగదీష్,గుగులోత్ రాజు,సుధాకర్,లక్ష్మి నారాయణ,వీరభద్రం,బానురుషి,శ్రీను,డాక్టర్ వేంకన్నా,గండి వీరభద్రం,తొట్టి సత్యం,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి కళ్ళలో ఆనందమే నా ధ్యేయం

**-సామాజిక సేవకుడు పొన్నోజు అశోక్ కుమార్**



**హసన్ పర్తి,మే-11(ప్రజాజ్యోతి):**
మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో నలుగురికి సేవ చేసి పేదవాడి కళ్ళలో ఆనందం చూడడమే తన ధ్యేయమని పొన్నోజు అశోక్ కుమార్ అన్నారు. ఆదివారం కరుణ మైత్రి పాజిటివ్ పీపుల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో తన 41వ వివాహ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు అశోక్ కుమార్ శ్రీదేవి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ పాజిటివ్ పీపుల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో తన 41వ వివాహ వార్షికోత్సవం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ రకాల వ్యాధులతో బాధపడుతున్న రోగులకు వైద్య పరంగా ఎన్నో సేవలు చేసినట్లు వివరించారు. ముఖ్యంగా కుష్టి రోగుల కోసం పట్టణాలలో గ్రామాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కుష్టి రోగులను ఆదరించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా నిరక్షరాస్యతను రూపుమాపేందుకు గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అక్షరాస్యతను పెంపొందించే చర్యలు చేపట్టినట్లు వివరించారు. అనంతరం సొసైటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మహిళలకు చీరలను బహుకరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల ఆశీస్సులు పొందుతానని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ శ్రీనివాస్, సొసైటీ అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షుడు రమ, జాయింట్ సెక్రెటరీ లావణ్య, జనరల్ సెక్రెటరీ నారాయణ, ట్రెజరర్ మంజుల, బోర్డు మెంబర్స్ అనిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలి

- పనుల్లో జాప్యం చేస్తే సహించేది లేదు
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాటు చెయ్యాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబు





**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 11 (ప్రజా జ్యోతి):**
పుష్కర పనుల్లో నాణ్యత పాటించాలని పనుల్లో జాప్యం చేస్తే సహించేది పుష్కరాలకు వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం కాళేశ్వరంలో విఐపి ఘాట్, సరస్వతి మాతా విగ్రహం, జ్ఞానతీర్థం, నదిలో భక్తుల స్నానమాచరించు ప్రదేశం, టెంట్ సిటీ తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం టెంట్ సిటీలో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి రాక సందర్భంగా బందోబస్తు, పనులు పూర్తి చేయు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పనులు చాలా స్లోగా జరుగుతున్నాయని మీరే జవాబు చెప్పాలని అన్నారు. పట్టణం మొత్తాన్ని విద్యుద్దీకరణతో ముస్తాబు చేయాలని 12 రోజులు పండుగ వాతావరణం చేయాలని సూచించారు. సరస్వతి మాత విగ్రహాన్ని పూలతో అందంగా అలంకరణ చేయాలని తెలిపారు. పుష్కరాలు సందర్భంగా మొట్టమొదటిసారిగా కాళేశ్వరంలో టెంట్ సిటీ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభోత్సవానికి వస్తున్నారని అలాగే తదుపరి రోజుల్లో గవర్నర్, రాష్ట్ర మంత్రులు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహదేవ పూర్ నుండి వీధిదీపాలు ఏర్పాటుతో పాటు డివైడర్ల మధ్యలో స్ట్రిప్ లైట్లు ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ కు సూచించారు. రహదారులకు మరమ్మత్తులు నిర్వహించాలని ఎక్కడ గుంతలు ఉండొద్దని ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులను ఆదేశించారు. పనులలో నాణ్యత పాటించాలని నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవని మంత్రి కాంట్రాక్టర్లు ను హెచ్చరించారు. ప్రత్యేక అధికారులు స్థానికంగా ఉండి పనులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. మెయిన్ ఘాట్ వద్ద ఆర్చి స్లాబు వేసినట్లు దేవాదాయ ఇంజినీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కరాలు దగ్గర పడుతున్న సమయంలో ఎందుకు స్లాబు వేశారని, పని ఎలా అయిపోతుంది చెప్పండి అంటూ దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. స్లాబ్ చేయకుండా ఉండాల్సిందని భక్తులు నదిలోకి ఎలా వెళ్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు. రవాణా సౌకర్యం కల్పనకు క్యాబ్స్ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ ప్లాన్ ప్రక్కగా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకటరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవాదాయ శాఖ ఆర్జెసి రామకృష్ణారావు, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్, వైద్య, ఆర్ అండ్ బి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మే 26న హసన్ పర్తి లో జరుగు భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

**-నేదునూరి రాజమౌళి**

**హసన్ పర్తి, మే-11(ప్రజాజ్యోతి):**
దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం రక్షింపబడి సామాజిక న్యాయం అందరికీ అందాలంటే బలమైన కమ్యూనిస్టు ఉద్యమం బలోపేతం కావాల్సిన ఆవశ్యకత ఉందని నేదునూరి రాజమౌళి తెలిపారు. ఆదివారం రోజున హసన్ పర్తి మండలం సుబ్బయ్య పల్లె గ్రామంలో వస్కుల భరత్ అధ్యక్షతన శాఖ మహాసభ జరిగినది. ఈ మహాసభ కు ముఖ్యఅతిథిగా సిపిఐ సీనియర్ నాయకులు నేదునూరి రాజమౌళి హాజరై మాట్లాడుతూ మే 26న హసన్ పర్తి హై స్కూల్ ఆవరణంలో గొప్ప బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మే 27 న శుభమస్తు గార్డెన్ లో 300 మంది ప్రతినిధులతో మహాసభ జరుగుతుందని తెలిపారు. హనుమకొండ జిల్లా సమగ్ర అభివృద్ధి కొరకు పోరాట రూపకల్పన చేయడం నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా హసన్ పర్తి ని శాసనసభ నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. గతంలో హసన్ పర్తి శాసనసభ నియోజకవర్గంగా ఉండేదని పాలకుల యొక్క స్వార్థంతో నియోజకవర్గాన్ని మార్చారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్యారెంటీలలో ఆటో కార్మికులకు సంవత్సరానికి 15000, విద్యార్థినీలకు స్కూటీలు, ఆడపిల్లల పెండ్లికి తులం బంగారం, సన్న వడ్లకు 500 బోనస్, వృద్ధులకు, వికలాంగులకు,వితంతువులకు డబుల్ పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల ఐకెపి కేంద్రాల్లో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందజేయలన్నారు. మెట్టు శ్యాంసుందర్ రెడ్డి సిపిఐ హసన్ పర్తి మండల కార్యదర్శి మాట్లాడుతూ బలమైన శాఖల నిర్మాణం ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుంది ని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. సమావేశమునకు ముందు పుట్ట రాజు జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగినది. సుబ్బయ్య పల్లి గ్రామ శాఖ కార్యదర్శిగా పుట్ట రాజు, కమిటీ సభ్యులుగా పుట్ట ప్రశాంత్ శేఖర్, పుట్ట లక్ష్మణ్, పుట్ట మనోజ్, రాళ్ల బండి రాజు, సుంచు బన్నీ, పుట్ట రవీందర్,మంచు కొమురయ్య, పుట్ట తిరుపతి లను ఎన్నుకొనడం జరిగింది.



# చదువు ఉంటేనే సమాజంలో గుర్తింపు

**-యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి-వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు**



**మొగుళ్ళపల్లి,మే 11, ప్రజా జ్యోతిః**
చదువు ఉంటేనే సమాజంలో తగిన గుర్తింపు ఉంటుదని,యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం పర్లపెల్లి గ్రామంలో ఆదివారం 'పుల్యాల బలగం' పేరుతో పుల్యాల వంశీకులను ఏకం చేసేందుకు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. 'పుల్యాల' బలగం అధ్యక్షుడు పుల్యాల గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పుల్యాల వంశీయులను ఏకం చేసేందుకు గాను ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. పల్లెటూల్లో పుట్టి పెరిగి ఎంత ఎత్తుకు ఎదిగినా ఒదిగి ఉండాలని అన్నారు. పుల్యాల వంశంలో అనేకమంది ఉన్నత స్థాయికి ఎదిగారని వారు ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు ప్రోత్సహించాలన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పయనించాలన్నారు. ఇప్పటికీ కొన్ని మారుమూల ప్రాంతాల్లో అంతారానితనం ఉందని,దాన్ని రూపుమాపేందుకు కృషి చేయాలన్నారు. గంజాయి,డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలు వచ్చాయని వాటికి దూరంగా ఉండాలని తెలిపారు.కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలియజేశారు.ప్రతి ఒక్కరు తమ పిల్లలను మంచి చదువులు చదివించాలని కోరారు. చదువుతోనే సభ్యత, సంస్కారం పెరుగుతుందని, సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరైనప్పటికీ సమయాభావం వల్ల పుల్యాల వంశీయులను కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అక్కడ నుండి మరో కార్యక్రమానికి వెళ్లి పోయారు.

**ఆకట్టుకున్న మిట్టపల్లి పాటలుః**పర్లపల్లి గ్రామంలో నిర్వహించిన పుల్యాల బలగం కార్యక్రమంలో గేయ రచయిత,నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్ పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమానికి హాజరైన మిట్టపల్లి సురేందర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ పుల్యాల వంశీయుల్లో కళాకారులు కూడా ఉన్నారని,అనేక రంగాల్లో వారు ముందుకెళు తున్నట్లు చెప్పారు.అనంతరం స్థానికుల కోరిక మేరకు మిట్టపల్లి సురేందర్ తాను రాసిన పాటలు పాడారు. కార్యక్రమంలో అంతకుముందు కళాకారులు పాడిన పాటలు డబ్బు చప్పుళ్ల స్థానికులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రచయిత శాఖమూరి రవి,గేయ రచయిత వెన్నెల శ్రీనాథ్,రిటైర్డు ఏసీపీ పుల్యాల రవికుమార్,మడికొండ సిఐ పుల్యాల కిషన్, పుల్యాల మహేందర్, పుల్యాల పెద్ద సాంబయ్య,ఇతర శాఖల ప్రభుత్వ ఉద్యోగులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి జయంత్యుత్సవం

**ఘనంగా ప్రారంభమైన సుదర్శన శిఖర ప్రతిష్టా మహెూత్సవం**



**దామెర, మే 11 (ప్రజాజ్యోతి)::**
వైభవంగా శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి జయంత్యుత్సవం జరిగింది. దామెర మండలంలోని ఊరుగొండ గ్రామంలోని శ్రీలక్ష్మీనర్సింహా స్వామి ఆలయ ప్రాంగణంలో శిఖర జీర్ణోద్ధారణ సహిత సుదర్శన శిఖర కలశ ప్రతిష్ఠాపనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా ఈ నెల 11 నుంచి 14వరకు నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న సుదర్శన శిఖర ప్రతిష్టా మహెూత్సవాలు ఆదివారం ఉదయం 8గంటలకు అర్చకులు తూపురాణి శ్రీనివాసాచార్యులు, వినయ్ కుమారాచార్యులు, సముద్రాల ఆకిల్ కుమారాచార్యుల వేద మంత్రాల నడమ ప్రారంభించారు. ఈ సందర్భంగా నృసింహ స్వామి జయంత్యుత్సవాన్ని పురస్కరించుకుని స్వామి వారికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11గంటలకు స్వామి వారి కల్యాణోత్సవాన్ని కడు రమణీయంగా జరిపించారు. ఆ తరువాత స్వామి వారికి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ, సుదర్శన శిఖర కలశం వంటి ప్రత్యేక పూజాధికాలను జరిపారు. అంతే కాకుండా గొంది నర్సింహారెడ్డి గీతా (ఎస్ఆర్ఎ) దంపతుల ఆధ్వర్యంలో నిర్మింపబడిన ఆలయ గోపుర ప్రతిష్టాపనోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. అలాగే గ్రామంలో స్వామి వారి శోభాయాత్ర ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇందులో స్వామి వారికి కందాల సాయికృష్ణ దివ్వ దంపుతల చేతుల మీదుగా పుస్తెలు, మట్టెలు. వెండి కిరీటాలు సమర్పించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో లక్కిడి శ్రీనివాస్ రెడ్డి లక్ష్మీ, బొల్లు రాజు సునీత, లక్కిడి మధుసుదన్ రెడ్డి మంజుల, లక్కిడి రత్నాకర్ రెడ్డి మనీషా, నవీన కుమార్ సుస్మిత దంపతులు పాల్గొని, స్వామి వారి కల్యాణ క్రతువును జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జక్కుల రాణీరవీందర్, శ్రీలక్ష్మీనర్సింహ స్వామి భజన మండలి సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నిరుపేద లకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

**రాయపర్తి, మే 11, ప్రజా జ్యోతిః**ఆపదలో ఉన్న నిరుపేద రోగులకు వైద్య చికిత్సల అనంతరం అందజేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరమనీ కొండాపురం గ్రామం నాయకులు చంద్రకాంత్ కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని కొండాపురం గ్రామంలో కను కుంట్ల సారయ్య అల్లుడు నవీన్ అనారోగ్య కారణంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా చంద్రకాంత్ కుమార్ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 60 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎద్దు రమేష్ ఆపదల్లో ఉన్నవారికి అన్నా అంటే నేనున్నానంటూ ప్రతి ఒక్కరికి సహాయం అందిస్తున్న చంద్రకాంత్ కుగ్రామస్తుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.



# సీఎం సహాయ నిధి..పేదలకు పెన్నిధి..!

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

**సంగెం,మే11(ప్రజాజ్యోతి):**మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు ఆదివారం రోజున పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి గీసుగొండ మండల ంలోని కొనాయి మాకుల రైతు వేదికలో సీఎంఆ ర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు.లక్షలు ఖర్చు చేసి కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా ఉంటుందన్నారు.వేలాది మంది పేద,మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత నందించడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల అధ్యక్షులు మాధవరెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు దబ్బేట సారంగపాణి, యూత్ అధ్యక్షులు ఉడుత అనిల్ యాదవ్,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.



# మార్కుల ఫలితాలు సాధించిన హింగే లక్కీ విద్యార్థిని అభినందించిన నాగుర్ల వెంకన్న



**ఎల్కతుర్తి మే 11 (ప్రజా జ్యోతి)ః**
ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన ఆరె కుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు, రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ వారి కుమార్తె హింగే లక్కీకి ఇటీవల ప్రకటించినటువంటి ఎస్ఎస్సి పరీక్ష ఫలితాలలో 600 మార్కులకు గాను 543 మార్కులు వచ్చినందుకు ఆదివారం రోజున తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు వారి నివాసంలో లక్కీ కి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరె కుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్, ఆరెకుల విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మోటె చిరంజీవి, నాయకులు రామారావు, జూపాక భాస్కర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జాకారం గురుకులంలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు మండలం జాకారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థులు 20 సంవత్సరాల తర్వాత కలిసి తమకు విద్యనేర్పిన గురువులను ఆదివారం సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తాము అప్పుడు చదివిన స్కూల్ లోని జ్ఞాపకాలను నెమరువేసు కున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాకారం గురంకుల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, చిట్యాల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బిక్షపతి, ఉపాధ్యాయులు సురేష్ బాబు,ఉపేందర్,రాంసింగ్, శ్రీనివాస్, సదయ్య,రిటైర్ ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి, కొమురయ్య, విద్యార్థులునరేష్,నవీన్,రమేష్,రఘు పతి,సురేష్,రాజశేఖర్ వర్మ, సుమన్,క్రాంతి, కన్నయ్య బాబు,ఏడు కొండలు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో మొలకెత్తిన ధాన్యం బస్తాలు

**- కాంటా పెట్టి 9 రోజులు అయిన తరలించని వైనం - నెల రోజులుగా పడిగాపులు కాస్తున్న బాధిత రైతులు**
**- పట్టించుకోని సంబంధిత నిర్వాకులు, అధికారులు - కన్నీటి పర్యాంతమైన బాధిత కౌలు రైతులు**



**మరిపెడ,మే11(ప్రజాజ్యోతి):** మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో సేకరించిన ధాన్యాన్ని తరలించడంలో తీవ్ర జాప్యం చోటు చేసుకుంది.నెల రోజులుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పడిగాపులు కాస్తున్నారు. పురుషోత్తమాయగూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు గండి వీరభద్రం 14 ఎకరాలు కౌలుకు తీసుకుని యాసంగి వరి పొలం సాగు చేశాడు.తన వరి పొలానికి సంబంధించిన ధాన్యాన్ని నెల రోజుల క్రితం గ్రామంలోని ఐకేపీ కేంద్రానికి తీసుకొచ్చి ఆరబెట్టాడు.ఈ నెల 3వ తారీఖున అంటే 9 రోజుల క్రితం తేమశాతం చూసి 601 బస్తాలను కాంటా పెట్టారు.అప్పటి నుంచి రెండు లారీలు.ఓ డీసీఎం వాహనాల్లో ధాన్యం తరలించినప్పటికి సదరు రైతుకాంటా పెట్టిన ధాన్యం బస్తాలు మాత్రం అక్కడే ఉంచారు.అదేమిటని రైతు ప్రశ్నిస్తే ట్రాక్టర్లు పెట్టుకొని తరలించుకో అని నిర్వాహకులు నిర్లక్ష్య సమాధానం చెప్పుతున్నారే తప్పా తన ధాన్యాన్ని మాత్రం అక్కడ ఉంచారని బాధిత రైతులు వాపోయాడు.లారీని ఏర్పాటు చేసి బస్తాలు తరలించాలని నిర్వాహకులు,అధికారుల పలు మార్లు వేడుకున్న వారు పట్టించుకోలేదని రైతు ఆరోపించాడు.ఇటీవల కురిసిన అకాల వర్షాలకు అన్ని ధాన్యం బస్తాలు మొలకెత్తాయని రైతు కన్నీటి పర్యాంతమైయ్యాడు.అదేవిధంగా మరో రైతు శ్రీనివాసచారికి చెందిన 70 బస్తాలు కూడా కాంటా పెట్టి కొనుగోలు కేంద్రంలోనే మగ్గుతున్నాయి.ఆరుకాలం కష్టపడి పండిచిన పంటను అమ్ముకోవడానికి వస్తే పంట పాడేయ్యేవరకు నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకుని,తమకు న్యాయం చేయాలని బాధిత రైతులు వేడుకున్నారు.



## రైతు మిత్ర పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన బరిదుల రాజిరెడ్డి.



**ఎల్కతుర్తి మే 11(ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో రైతు మిత్ర పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా బరిదుల రాజిరెడ్డినీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నిర్వహించిన రైతు మిత్ర సిల్వర్ జూబ్లీ మహాసభ ఎన్నికలలో ముచ్చటగా మూడవసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికై రాజిరెడ్డి హ్యాట్రిక్ సాధించారు. ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ రైతులందరూ సహకార సమితి నుండి తమ అవసరాలకు అప్పులు తీసుకొని సకాలంలో చెల్లించి సమితి అభివృద్ధికి దోహదపడాలని కోరారు. తమ గెలుపుకు సహకరించిన సభ్యులందరికీ ఈ సందర్భంగా రాజిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కవంపల్లి మురళి పాలకవర్గ సభ్యులు మంకని చేరాలు, కడారి అనిల్ కడారి సుధాకర్ కడారి లక్ష్మణ్ సాతురి కుమారస్వామి సాతూరి శ్రీకాంత్ గొర్రె కుమారస్వామి చిట్యాల రవి, సమితి గనుకులు గొర్రె అశోక్ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేణు గోపాల స్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు



**ఆత్మకూరు, మే 11 (ప్రజాజ్యోతి)::** వేణు గోపాల స్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆత్మకూరు మండల కేంద్రం లోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆదివారం శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. ఆదివారం హెూమం, చక్రస్నానం, నాగవల్లి కార్యక్రమాలు అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి ఆధ్వర్యం లో వేద పండితుల వేద మంత్రోచ్చరణల మధ్య జరిగాయి. శనివారం అర్ధరాత్రి వరకు రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణ మహెూత్సవం కన్నుల పండుగగా జరిగింది. సోమవారం జాతర జరగనున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని అర్చకులు ఆరుట్ల మాధవ మూర్తి కోరారు.



## నేటి ప్రజావాణి తాత్కాలిక రద్దు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 11 (ప్రజా జ్యోతి):** నేటి ప్రజావాణి తాత్కాలికంగారద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జిల్లా యంత్రాంగం కాళేశ్వరం లో జరిగే సరస్వతి పుష్కరాలవిధుల నిర్వహణలో నిమగ్నమైఉన్నందున ప్రజా వాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు గమనించి ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు ఇవ్వడానికి కలెక్టరేట్ కు రావొద్దని ఆయన సూచించారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుంది


### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

### సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణి



**ఆత్మకూరు, మే 11 (ప్రజాజ్యోతి):** నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఆదివారం పరకాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి చేశారు. ఆత్మకూర్ మండలంలోని పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణి చేశారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేశారు. ఆత్మకూరు మండలంలోని 42 మంది లబ్ధిదారులకు 15,13, 500/- రూపాయల చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఏఎంసి చైర్మన్ బిరం సునంద సుధాకర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాజు రాధిక, సమన్వయ కమిటీ సభ్యులు రేవూరి జైపాల్ రెడ్డి, కంచె రవికుమార్, ఏరుకొండ రవీందర్ గౌడ్, ముధం సాంబయ్య, బోరిగం స్వామి, ఆత్మకూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి, ఆత్మకూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు , లింగయ్య, ప్రేమ్చంద్, శివ, ఏలియా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధు వరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.



**దామెర, మే 11 (ప్రజాజ్యోతి):** నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆశీర్వదించారు. ఆదివారం దామెర శివారు లోని ఏఎన్ఆర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దామెర మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దామెరుప్పుల శంకర్ - లలిత దంపతుల కుమార్తె స్నేహశ్రీ - శ్రావణ్ కుమార్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చల్లా కానుక అందించి వివాహ వేడుకల్లో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి వెంట మండల బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మేడిపల్లి శోభన్ బాబు, తాజా మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపిపి జాకీర్ అలీ, కాంతాల కేశవరెడ్డి, గరిగే కృష్ణమూర్తి, పున్నం సంపత్, కన్నెబోయిన రమేష్, సుంకరి శివకుమార్, వేల్పుల ప్రసాద్ లతో పాటు స్థానికులు పొలసాని ఇంద్రారెడ్డి, గంగిడి రాజేందర్ రెడ్డి, పొలసాని రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీకు చావు లేదు యోధుడా భారతీయుల గుండెల్లో నీవు సజీవంగానే ఉంటావు



**పర్వతగిరి, మే 11 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలకేంద్రం అంబేద్కర్ సెంటర్ లో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ నాయకుడు చిన్నపెల్లి అజయ్ ఆధ్వర్యంలో స్థానిక యూత్ అందరు కలిసి భారత జవాన్ పాకిస్తాన్ తో జరుగుతున్న భీకర పోరాటంలో వీరమరణం పొందిన యోధుడు జవాన్ మురళి నాయక్ కి ఘనంగా నివాళులు అర్పించి క్రొవత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్ మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి చెందిన తెలుగు జవాన్ మురళి నాయక్ వీరమరణం పొందడం బాధాకరం అన్నారు. దేశప్రజలకు అనునిత్యం భద్రత కల్పించి చివరి శ్వాసవరకు పోరాటం చేసి ప్రాణాలు కోల్పోయిన జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో, మణి, ఆదర్శ, రాజు, హరీష్,సంజయ్, రామకృష్ణ, నిశాంత్,జయంత్, అఖిల్,కార్తీక్, బన్నీ,సన్నీ సుకుమార్,నవీన్ అనిల్,నిఖిల్, సాయి,చరణ్, రోహిత్, జానీ, ప్రదీప్, యశ్వంత్, సిద్దు, వినయ్, రాంచరణ్,వర్షిత్, రాగుమోహన్, రాహుల్,వంశీ, ప్రశాంత్, సాయికృష్ణ, శివ, సునీల్, సచిన్, నితిన్, మోక్షిత్, విజయ్,మణికంఠ,వినీత్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్లకొండ ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఆగమాగం



**పర్వతగిరి,మే11(ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న వడ్లు కొనుగోలు కేంద్రాన్ని నిర్లక్ష్యం వహిస్తున్న సొసైటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో చౌటపల్లి సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కొనుగోలు కేంద్రంలో రైతుల సీరియల్ ప్రకారం కాకుండా వారికి దగ్గరగా ఉన్న వ్యక్తులకు బస్తాలు ఇస్తూ కాంటాలు నిర్వహిస్తున్నారని రైతు దాడి సదానందం ఆరోపించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ముందే వరి కోసి తేమ శాతంచూసుకున్న తర్వాత భద్రపరుచుకున్నానని, కొనుగోలు కేంద్రం ప్రారంభించిన సమయంలో నాది మూడవ నెంబర్ గా నమోదు చేశారని తెలిపారు. కానీ పిఏసిఎస్ చౌటపల్లి సొసైటీ ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్న ప్రమీల అనే మహిళ తన ఇష్టానుసారం వెనుక వచ్చిన వారికి ముందు కాంటాలు నిర్వహిస్తూ రైతుల వద్ద క్వింటాకి 60 రూపాయలు అమాలి చార్జీతో పాటు, అదనంగా బస్తాకి ఒక రూపాయి వసూలు చేస్తుందని తెలిపారు. **ఈ విషయంపై సొసైటీ సీఈఓ ను వివరణ కోరగా** :ప్రమీల నుండి విషయము తెలుసుకొని చెబుతానని తెలిపారు. దాదాపు 45 నిమిషాల తర్వాత మరల ఫోన్ చేయగా ఫోన్ లిఫ్ట్ చేయకుండా అలసత్వం వహించారు. కొనుగోలు కేంద్రానికి తర్వాత వచ్చిన ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న ప్రమీలను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన రైతుల లిస్టును చూపించాలని కోరగా కేవలము దొడ్డు వడ్లు తెచ్చిన రైతులవి మాత్రమే రాస్తున్నామని సన్న వడ్లు తెచ్చిన రైతులవి రాయడం లేదని చెప్పారు. అదనంగా బస్తాకు రూపాయి వసూలు చేస్తున్నారని అడగగా.. అన్ని సొసైటీల్లో వసూలు చేస్తున్నారు నేను చేస్తున్న కావలసి ఉంటే పక్క సొసైటీలను అడిగి తెలుసుకోమని దురుసుగా సమాధానం చెప్పారు.

**బస్తాకు రూపాయి అదనపు వసూలు నిలిపివేయాలి**

**రైతు వల్లందాస్ ఉప్పలయ్య:**
స్థానిక రైతు వల్లందాసు ఉప్పలయ్య కలగజేసుకుని మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం నుండి రైతుల వద్ద అమాలి చార్జీలతో పాటు అదనంగా బస్తాకు ఒక రూపాయి వసూలు చేస్తున్నారని, అదనపు వసూలును నిలిపివేసి, వెంటనే రైతుల నుండి వసూలు చేసిన డబ్బులు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు.





# స్కిల్ డెవలప్మెంట్ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి రూరల్ మే 11 (ప్రజాజ్యోతి):**
భూపాలపల్లి కోల్ బెల్ట్ ప్రాంత యువత స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఇచ్చే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. ఆదివారం భూపాలపల్లిలోని సింగరేణి ఏరియా వర్క్ షాప్ ఎదురుగా ఉన్న ఎస్.డి.టి.సి ఆవరణలో ఎమ్మెల్యే జీఎస్సార్ ప్రత్యేక చొరవతో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భూపాలపల్లి ఏరియా వారి సహకారంతో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ను సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరాంతో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభా వేదికలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోపే నిరుద్యోగ యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ట్రైనింగ్ సెంటర్ ద్వారా చదువుకున్న నిరుద్యోగ యువతకు శిక్షణను ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ట్రైనింగ్ సెంటర్ లో మొత్తం 38 రకాల కోర్సుల్లో అభ్యర్థులకు శిక్షణ ఉంటుందని, శిక్షణ సమయంలో అభ్యర్థులకు ఉచిత మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ అందిస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాల్లో స్కిల్ యూనివర్సిటీ శిక్షణ ఇస్తుందని, స్కిల్ డెవలప్మెంట్కి సీఎం రేవంత్ రెడ్డి అధికంగా ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలో నిరుద్యోగమే పెద్ద సమస్యగా మారిందని, ఉద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ పట్టాలు పొంది బయటకు వచ్చిన యువతకు సరైన స్కిల్స్ ఉండటం లేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా యువత ఉద్యోగాలకి అవసరమైన నైపుణ్యాలను నేర్చుకుని ఉద్యోగాల్లో స్థిరపడాలని కోరుకున్నారు. అనంతరం ఎమ్మెల్యేకు సింగరేణి అధికారులు శాలువా కప్పి సన్మానం చేశారు. అంతకుముందు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ప్రాంగణంలో ఎమ్మెల్యే మొక్క నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

# పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**పరకాల, మే 11, (ప్రజా జ్యోతి):** నడికూడ మండలం పులిగిల్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు మోకిడి దీపక్ ఇటీవలే రోడ్డుప్రమాదంలో మృతిచెందగా ఆదివారం రోజున పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి దీపక్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నడికూడ మండల కేంద్రానికి చెందిన గోనెల సుదర్శన్ కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నేడు మృతిచెందగా సుదర్శన్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి, సర్వాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బోగి ఓదెలు అనారోగ్యంతో ఇటీవలే మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

# వికలాంగుడి జీవనోపాధికి చేయూత



**వరంగల్ సిటీ, మే 11 (ప్రజాజ్యోతి):** నగరానికి చెందిన వంకాయల వెంకటరమణ రావు–చంద్రప్రభ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా ఓ దివ్యాంగుడికి చేయూత అందించారు. నగరంలోని ఎంజీఎం దవాఖానా ప్రాంగణంలో వ్యాపారం చేసు కుంటున్న దివ్యాంగుడు కొద్ది రోజుల క్రితము ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షానికి అతని డబ్బా మొత్తము వంగి, పనికిరాకుండా పోయింది. ఇట్టి విషయము జిల్లా దివ్యాంగుల సంఘం ద్వారా బొగ్గారపు రామకృష్ణ కు వివరించగా జీవనోపాధి లేక ఇబ్బంది పడుతున్న బత్తిని రాజు దివ్యాంగుడికి మరల జీవనోపాధి కల్పించుటకు వంకాయల వెంకటరమణారావు – చంద్రప్రభ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వ్యాపారం చేసుకొనుటకు ఆదివారం బత్తిని రాజుకు డబ్బాను ఉచితంగా బహూకరించడం జరిగినది. అనంతరం జిల్లా దివ్యాంగుల సంఘం తరపున వెంకటరమణారావు చంద్రప్రభ పుణ్య దంపతులులకు మరియు వారి కుటుంబ సభ్యులు అయినా కళ్యాణ్, లావణ్య, కిషన్ కుమార్, సాయి, యశ్విత్, అక్షర లకు ధన్యవాదాలు తెలిపారు. ఇలాగే భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఇలా దివ్యాంగులకు అండగా ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తున్న రామకృష్ణకి మరియు వారికి సహకరిస్తున్న దాతలకు దివ్యాంగుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, జిల్లా అధ్యక్షులు గై సతీష్, పోరండ్ల సంపత్, విజయ్, అశోక్ మొదలగు వారు పాల్గొన్నారు.

# సుఖ సంతోషాలతో ఉండండి

**- మాజీ మంత్రి ఎర్రబెల్లి**



**కొడకండ్ల రూరల్, మే 11 (ప్రజా జ్యోతి):** మండలంలోని పెద్ద బాయి తండా గ్రామానికి చెందిన గుగులోతు రాములు నాయక్ కూతురి వివాహానికి ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథిగా హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానీ ఆయన అన్నారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ,మండల నాయకులు ,యువజన నాయకులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు ఉన్నారు.

# కష్టజీవుల బ్రతుకులు.. నాటు సారాకి బలి

**- గుట్టు చప్పుడు కాకుండా గుడుంబా అమ్మకాలు.. - తండా నుంచి పల్లెలు, పట్టణాల దాక జోరుగా విక్రయాలు**

**- మద్యానికి బదులు, సారా తాగుతున్న పేదలు**

**- చిన్న వయసులోనే భర్తలను కోల్పోయి కుటుంబ భారం మోస్తున్న మహిళలు**

**- గుడుంబా మూలలపై దృష్టి సారించని ఎక్సైజ్ శాఖ - మామూళ్ల మత్తులో తూగుతున్న ఎక్సైజ్ అధికారులు**

**పర్వతగిరి, మే 11 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల వ్యాప్తంగా గ్రామాల్లో, పల్లెల్లో, మారుమూల తండాల్లో మళ్లీ గుడుంబా గుప్పుమంటోంది. కొన్నేళ్లుగా స్తబ్దుగా ఉన్నా నాటుసారా తయారీ మళ్లీ పుంజుకుంది. గుడుంబా తయారీ దారులు గుట్టుచప్పుడు కాకుండా తయారు చేసి రహస్యంగా మండల కేంద్రంతో పాటు ఇతర ప్రాంతాలకు తరలిస్తూ దందా సాగిస్తున్నారు. మద్యం ధరలు విపరీతంగా పెరగడంతో పేద, మధ్య తరగతి ప్రజలు నాటుసారా వైపు మల్లుతున్నారు. గుడుంబాను నిరోధించాల్సిన సంబంధిత ఎక్సైజ్ అధికారులు మూలాలపై దృష్టిపెట్టకుండా అడపాదడపా దాడులు చేస్తూ అమ్మకందారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. గతంలో గుడుంబా తయారు చేసేవాళ్లకు గత ప్రభుత్వం పునరావాసం కల్పిస్తూ పలు పథకాలను అమలు చేసింది. అయినప్పటికీ కొందరు గుడుంబా కాయడమే వృత్తిగా పెట్టుకుని గ్రామాల్లో, పల్లెల్లో, తండాల్లో జోరుగా దందాను సాగిస్తున్నారు. గుడుంబా కేవలం గ్రామాలు, పల్లెలు, తండాలకే పరిమితం కాకుండా ఇప్పుడు పట్టణాలకు సైతం పాకింది. గతంలో ఎక్సైజ్, పోలీస్ అధికారులు గుడుంబా స్థావరాలపై దాడులు చేసి గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.

**జోరుగా నాటుసారా తయారీ.. తాగినోడికి త్వరలోనే అనారోగ్యం తయారీ..**మండలంలో నాటుసారా తయారీ జోరందుకుంది. మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన వారు తక్కువ ధరల్లో లభించే గుడుంబా వైపు మరులుతున్నారు. దీంతో పల్లెలతో పాటు మండలకేంద్రంలో ను సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మండలంలోని వివిధ తండాల్లో,గ్రామాల్లో సారా విచ్చలవిడిగా తయారవుతోంది. గుట్టుచప్పుడు కాకుండా ప్లాస్టిక్ కవర్లలో నింపి రవాణా చేస్తున్నారు. ద్విచక్రవాహనాలపై ఇతర గ్రామాలు, పట్టణాలకు సరఫరా చేస్తున్నారు. కొందరు సారా తయారీనే వృత్తిగా మలుచుకొని పెద్దఎత్తున తయారుచేసి అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో గుడుంబా తయారీ పెద్దఎత్తున సాగేది. అప్పట్లో గత ప్రభుత్వం తయారీకి అడ్డుకట్ట వేయడానికి బెల్లం తయారీని నిషేధించింది. దీంతో పాటు సారా తయారీకి అలవాటు పడిన కుటుంబాలకు వివిధ ఉపాధి అవకాశాలు కల్పించారు. అనంతరం వారు సారా తయారీ మానుకునేలా చర్యలు తీసుకున్నారు. అయితే ఇటీవల కాలంలో తిరిగి సారా గుప్పు మంటోంది. కొందరు తమ కోసం ఇప్పపువ్వుతో,జీడీ మామిడి తో మేలి రకం సారా తయారు చేసుకుని తాగుతుండగా మరికొందరు ఇప్పపువ్వుతో పాటు బెల్లం, కుళ్లిన అరటిపండ్లు, ఇతర మత్తు పదార్థాలతో, రకరకాలుగా గుడుంబా తయారు చేసి దందా సాగిస్తున్నారు.



**ధర తక్కువ మత్తు ఎక్కువ.. అందుకే మందుబాబులు నాటుసారా వైపు..**మద్యం ధరలు ఎక్కువగా ఉండడంతో పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన కొందరు మత్తు కోసం సారాకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో సారా అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. మద్యం తాగాలంటే వందల రూపాయలు వెచించాల్సి వస్తోంది. క్వాటర్ మద్యం కోనాలన్నా రూ.200 లకు పైగానే ఖర్చవుతోంది. ఇలాంటి సమయంలో తక్కువ ధరల్లో దొరుకుతున్న గుడుంబా తాగేందుకు మందుబాబులు నాటుసారా వైపు చూస్తున్నారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీల పరిధిలో ఏ గ్రామంలో చూసిన పేద ప్రజలు, కూలీలు ఎక్కువగా తాగుతున్నట్లు తెలుస్తోంది. గుడుంబా అమ్మకాలు గుట్టు చప్పుడు కాకుండా చాప కింద నీరులా పారుతుంది. రోజువారి కూలీ పనులు చేసుకుని బతికేవారు చాలా మంది సారా, గుడుంబా తాగుతున్నట్లు సమాచారం.

**గుడుంబా స్థావరాలు అమ్మకందారులపై ఎక్సైజ్ శాఖ నిఘా కరువు:**మండలంలోని నిషేధిత గుడుంబాపై ఎక్సైజ్ శాఖ ప్రత్యేక నిఘా పెట్టలేకపోతుందనే విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా నాటుసారా తయారు చేసే మూలాలపై సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించకపోవడంతో విచ్చలవిడిగా నాటుసారా తయారవుతుందనే వాదన వినిపిస్తోంది. సారా అమ్మకాలు ఆగాలంటే తయారీ మూలాలపై దృష్టి సారించాల్సిన అవసరం ప్రజలు చర్చించుకుంటున్నారు. గుట్టుగా తయారీ చేస్తూ వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో గుడుంబాను పెద్ద ఎత్తున తయారు చేస్తూ ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయితే అప్పుడప్పుడు ఎక్సైజ్ అధికారులు తండాలపై దాడులు నిర్వహించి సారా అమ్మకాలపై వెతుకుతున్నారు. మూలాలను వెతకకుండా ఎక్కడో ఒకచోట దాడులు నిర్వహిస్తున్నారు. సారా ఎక్కడ తయారు చేస్తున్నారో గుర్తించి పక్కా వ్యూహంతో దాడులు చేస్తే అసలు నిందితులు దొరికే అవకాశం ఉంది ఉందని మండలం ప్రజలు అంటున్నారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

**-పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.**

**పరకాల, మే 11, ప్రజా జ్యోతి:**
పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రజలందరికీ అందే విధంగా కృషి చేస్తున్నామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.పరకాల నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం ఒక్కరోజే 447 మంది లబ్ధిదారులకు 1కోటి 56 లక్షల 95వేల 500 రూ విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.ఆదివారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు అర్హులైన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి విడుదలైన చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. పరకాల మండలానికి చెందిన 26 మంది లబ్ధిదారులకు 9 లక్షల 36 వేలు, పరకాల టౌన్ కి చెందిన 32 మంది లబ్ధిదారులకు 12 లక్షల 16వేల 500రూ, నడికుడ మండలానికి చెందిన 65 మంది లబ్ధిదారులకు 23 లక్షల 30 వేలు, ఆత్మకూరు మండలం చెందిన 43 మందికి 15 లక్షల 13వేల 500 రూ, దామర మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు 10 లక్షల 83వేల 500రూ విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు.



# భారత సైన్యానికి చిన్నారుల వందనం



**వర్ధన్నపేట,మే 11 (ప్రజా జ్యోతి):**
భారతీయుల క్షేమం కోసం తమ ప్రాణాలని సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులు అభివందనాలు తెలియజేశారని వికాస తరంగిణి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బచ్చు రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు రాధాకృష్ణ మాట్లాడుతూ... వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులు గత కొద్ది రోజులుగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భావి తరాలు బాగుండాలని అద్భుతమైనటువంటి పోరాటం చేస్తున్న సైనికులకు సెల్యూట్ చేస్తూ, నినాదాలు ఇస్తూ , దేశభక్తి పాటలు పాడుతూ దేశ ప్రజల కోసం వీరమరణం పొందిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు. వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులలో ఆధ్యాత్మిక చింతనతోపాటు దేశభక్తిని నిర్మాణం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రజ్ఞ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

# నాగుర్ల పరామర్శ



**పరకాల, మే 11, ప్రజా జ్యోతి.**
ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కీ.శే.మోకిడే ముత్యంరావు కుమారుడు మోకిడే దిపక్ ప్రమాదవశాత్తు మరణించగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పులిగిల్లలోని తన నివాసానికి వెళ్లి మృతుని చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు నాయకులు జెండా రాజేష్, హింగే భాస్కర్, దేవా రావు, రాజు, ఎడ్డే కిషన్ రంజిత్, రాజన్న, సుమన్, లక్ష్మణ్ రావు, రఘు, శివరామకృష్ణ, మోహన్ రావు, మాజీ సర్పంచ్ సదానందం తో పాటు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ముంబాయిలో సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త కటుకం గణేష్ కు ఘన సన్మానం

**కోరుట్ల మే 11 ప్రజాజ్యోతి ప్రతినిధి**
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ ను కోరుట్ల పద్మశాలి సేవా సంఘం వర్లి ముంబాయి సభ్యులు, పద్మశాలి సమాజ సుధారక మండలి సభ్యులు ఆదివారం ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గుడ్ల మహేందర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి కోరుట్ల పట్టణ పరిసర గ్రామాలలో ఎవరికి అవసరం ఉన్న అత్యవసర సమయంలో రక్తాన్ని అందించడంలో ముందంజలో ఉన్న కటుకం గణేష్ ధన్యజీవి అని ఆయన అభినందించారు. కటుకం గణేష్ కోరుట్ల ప్రాంతానికే కాకుండా తెలంగాణ రాష్ట్రాన్నికే దిక్సూచిగా నిలవడం సంతోషదాయకమని అన్నారు. కోరుట్ల పట్టణంలో 2007 సంవత్సరంలో రక్తదాన ఉద్యమం ప్రారంభించి, నేటికీ 18 సంవత్సరాలలో 4,250 మంది రక్తదాతలతో రక్తాన్ని ఇప్పించిన కటుకం గణేష్ గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఒకప్పుడు రక్తం దొరకక ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయని, ఇప్పుడు గత 18 సంవత్సరాల నుండి సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత కటుకం గణేష్ రక్తదానం ఉద్యమాన్ని ప్రారంభించిన నుండి కోరుట్ల ప్రాంతంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాలలో రక్తదానానికి కొదవ లేకుండా చూస్తున్న వ్యక్తి కటుకం గణేష్ అని ప్రశంసించారు.